సక్సెస్ రావాలంటే
అదృష్టం ఉండాలి



కోలీవుడ్ బ్యూటీ మాళవిక మోహనన్ తెలుగు, తమిళ భాషల్లో వరుసగా క్రేజీ ఆఫర్లు అందుకుంటున్నప్పటికీ, గత కొద్ది కాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన హిట్ మాత్రం దక్కించుకోలేక పోతున్నారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి సరసన 'పాకెట్ నావల్' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. త్యాగరాజన్ కుమార రాజా దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా మాళవిక మోహనన్ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టేటప్పుడు ప్రతీ ఒక్కరికీ 'ఓం శాంతి ఓం' లాంటి సినిమాలో పెద్ద సూపర్‌స్టార్‌తో డెబ్యూ ఇవ్వాలని, ఒక పర్ఫెక్ట్ గ్రాండ్ ఎంట్రీ ఉండాలని కోరిక ఉంటుందని ఆమె చెప్పుకొచ్చారు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాలు, విన్న మాటలే అలాంటి ఆలోచనలు మనలో పెంచుతాయని అన్నారు. అయితే ఇండస్ట్రీ అనుభవంతో తనకు ఒక విషయం స్పష్టంగా అర్థమైందని మాళవిక తెలిపారు. ఇక్కడ 'పరిపూర్ణమైన సినిమా' అనేది ఏదీ ఉండదని, కాబట్టి మూవీ హిట్ కావడం అనేది కేవలం అదృష్టం మీద ఆధార పడి ఉంటుందని పేర్కొన్నారు. ఎంత పెద్ద దర్శకుడితో చేసినా, ఎంత పెద్ద హీరోతో నటించినా కొన్నిసార్లు సినిమా ఆడకపోవచ్చని తెలిపారు. అందుకు చాలా రకాల కారణాలు ఉంటాయని.. అవన్నీ పక్కన పెడితే.. మన చేతుల్లో ఉన్నది కేవలం మన పనిని మనం నిజాయితీగా, కష్టపడి చేయడం మాత్రమే అని మాళవిక మోహన్ స్పష్టం చేశారు.

టాలీవుడ్‌లోనే కాకుండా తమిళంలోనూ మాళవిక వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల కార్తీ హీరోగా పి.ఎస్. మిత్రన్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ స్పై థ్రిల్లర్ 'సర్దార్ 2' లో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ప్రముఖ దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా కాంబినేషన్‌లో విజయ్ సేతుపతితో కలిసి ఒక పవర్‌ఫుల్ క్రైమ్ డ్రామా ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు.

నా లైఫ్‌లో మరో ఇయర్ స్టార్ట్ అవ్వడానికి
ఇదే సరైన మార్గం అనిపిస్తోంది



బాలీవుడ్ యంగ్ అండ్ గ్లామరస్ బ్యూటీ శనయా కపూర్ ఈ ఏడాది నవంబర్ 3న తన పుట్టినరోజును ఎవరూ ఊహించని రేంజ్‌లో గడిపేస్తున్నారు. సాధారణంగా బర్త్‌డే అనగానే కేకులు, పార్టీలు, ఫ్రెండ్స్‌తో హంగామా ఉంటుంది. కానీ మన శనయా మాత్రం కేకులు కట్ చేసే టైమ్ కూడా లేనంతగా షూటింగ్ సెట్స్‌లో చెమటలు చిందిస్తున్నారు. తన ఓటీటీ ఎంట్రీ ప్రాజెక్ట్ 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్: ఆఫ్టర్ డార్క్' సిరీస్ ప్రమోషన్లు, ఒకపక్క కొత్త సినిమాల షూటింగ్ షెడ్యూల్స్‌తో ఈ బర్త్‌డే భామ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. రీమా మాయ దర్శకత్వంలో ధర్మటిక్ ఎంటర్‌టైన్మెంట్ నిర్మించిన ఈ వెబ్ సిరీస్ నవంబర్ 13న జియోహాట్‌స్టార్‌లో గ్రాండ్‌గా స్ట్రీమింగ్ కానుంది. 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' ఫ్రాంచైజీకి ఈసారి సరికొత్తగా పూర్తి డార్క్ షేడ్స్ జోడించి ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. పైగా ఇందులో శనయా కపూర్ మొదటిసారిగా డబుల్ రోల్ చేస్తూ ఫ్యాన్స్‌కు డబుల్ ధమాకా ఇవ్వబోతుండటం విశేషం. ఇక ఈ వర్కింగ్ బర్త్‌డే గురించి శనయా మాట్లాడుతూ.. ఒక క్రేజీ విషయాన్ని పంచుకున్నారు. మనకు ఎంతో ఇష్టమైన పనిని చేస్తూ పుట్టినరోజున బిజీగా ఉండటంలోనే ఒక విభిన్నమైన కిక్ ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. ఫ్యామిలీతో సరదాగా గడపడం ఎంత ఇష్టమో, వృత్తిపరంగా లభిస్తున్న ఈ గ్రాండ్ ఆఫర్లు తనలో అంతే ఉత్సాహాన్ని నింపుతున్నాయని తెలిపారు. తన లైఫ్‌లో మరో ఇయర్ స్టార్ట్ అవ్వడానికి ఇది సరైన మార్గమని అనిపిస్తుందని అన్నారు. ఇక శనయా కపూర్ కెరీర్ లైనప్ చూస్తే వరుస ఆఫర్లతో దూసుకుపోతున్నారు. త్వరలోనే 'జాంబీ రెడ్డి 2 - నెక్ట్స్ లెవెల్' చిత్రం ద్వారా బిగ్ స్క్రీన్‌పై పాన్ ఇండియా ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. దీనితో పాటు అభయ్ వర్మ కాంబినేషన్‌లో షుజాత్ సౌదాగర్ దర్శకత్వంలో తెరకెక్కనున్న 'జెసి' అనే పీరియడ్ కామెడీ సినిమాలోనూ హీరోయిన్‌గా నటించనున్నారు.

రెండేళ్ల గ్యాప్ తర్వాత
వినోదాత్మక చిత్రంతో డైరెక్టర్ విఘ్నేష్ శివన్..
నిర్మాతగా స్టార్ హీరో!



కోలీవుడ్‌లో డైరెక్టర్‌గా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న విఘ్నేష్ శివన్.. 2024లో వచ్చిన 'LIC' చిత్రం తర్వాత మరో మూవీ ప్రకటించలేదు. ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి జంటగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పరాజయం చెందడంతో సైలెంట్ అయిపోయాడు ఈ డైరెక్టర్. అయితే.. తాజాగా విఘ్నేష్ శివన్ తన తదుపరి ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నట్లు కోలీవుడ్ వర్గాల నుంచి సమాచారం. ఇందులో భరత్, అరవింద్ స్వామి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారట. అంతే కాకుండా కథ నచ్చడంతో, అరవింద్ స్వామి లాభాల పంపిణీ ప్రాతిపదికన కూడా ఈ చిత్రంలో భాగం కావడానికి అంగీకరించినట్లు తెలిసింది. ఈ ప్రాజెక్ట్ ఒక వినోదాత్మక చిత్రంగా ఉంటుందని, కథానాయిక పాత్ర కోసం చిత్ర బృందం నజ్రియాను సంప్రదించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే నజ్రియాకు కథ కూడా వివరించినట్లు.. ఆమె నుంచి పాజిటివ్ రియాక్షన్ వచ్చినట్లు కోలీవుడ్ మీడియా వర్గాల నుంచి వార్తలు వస్తున్నాయి. ప్యాషన్ స్టూడియోస్ అండ్ రౌడీ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ అప్డేట్ త్వరలోనే రాబోతున్నట్లు టాక్.

ఆకట్టుకుంటోన్న
'ఈ నగరానికి ఏమైంది 2'ట్రైలర్..

కల్ట్ హిట్ మూవీ 'ఈ నగరానికి ఏమైంది'కి సీక్వెల్‌గా 'ఈ నగరానికి ఏమైంది రిపీట్' రాబోతున్న విషయం తెలిసిందే. మాస్ కా దాస్ విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, వెంకటేష్ కాకుమాన్‌లతో పాటు ఈసారి శ్రీనాథ్ మాగంటి స్థానంలో సుశాంత్ కూడా కలిసి సందడి చేయబోతున్నారు. డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తనదైన క్యాచీ డైలాగ్స్, రియలిస్టిక్ కామెడీతో ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కించారు. రూట్‌నోడ్ సినిమా బ్యానర్‌పై శృజన్ యెరబోలు ఈ చిత్రాన్ని నిర్మించగా, వివేక్ సాగర్ తన ట్యూన్స్‌తో మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. భారీ బ్లాక్ బస్టర్ హిట్‌కు సీక్వెల్‌గా వస్తోన్న ఈ చిత్రం హై ఎక్స్‌పెక్టేషన్స్ మధ్య నవంబర్ 19న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతున్నది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. మొదటి భాగంలో ఉన్న ఫ్రెండ్ షిప్, డైలాగ్ టైమింగ్, నవ్వుల పువ్వులు పూయించే కామెడీ సన్నివేశాలను ఈ సీక్వెల్‌లో మరింత డబుల్ డోస్‌తో డిజైన్ చేసినట్లు ట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే.. ఈ ట్రైలర్ ఈవెంట్‌లో డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తల్లి గీతా భాస్కర్ 'ఈ నగరానికి ఏమైంది 3'పై షాకింగ్ కామెంట్స్ చేసింది. 'నాకు అసలే ఈ సీక్వెల్ రిలీజ్ టైమ్ దగ్గరకు వస్తుంటేనే టెన్షన్ వస్తుంది. అయితే మొన్న విశ్వక్ వచ్చి నెక్ట్స్ ఈ నగరానికి ఏమైంది 3 కూడా ఉంది అన్నాడు. అదేమి లేదు. ఈ నగరానికి ఏమైంది 2 తో లాస్ట్. తర్వాత ఎలాంటి పార్ట్స్ లేవు' అని పార్ట్ 3పై క్లారిటీ ఇచ్చేసింది.



సాయి దుర్గా తేజ్ పెళ్లి ఫిక్స్?



టాలీవుడ్‌లో మరోసారి పెళ్లిళ్ల సందడి మొదలైంది. ఒకేసారి ఇద్దరు యువ హీరోల పెళ్లిళ్ల విషయంపై ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. మెగా హీరో సాయి దుర్గా తేజ్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారని ప్రచారం జోరుగా సాగుతుండగా, మరో యంగ్ హీరో తేజ సజ్జా తన పెళ్లి వార్తను అధికారికంగా ప్రకటించారు. మెగా కుటుంబంలో మరో పెళ్లి వేడుకకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. సాయి దుర్గా తేజ్ వివాహం చేసుకోబోతున్నారంటూ వస్తున్న వార్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ప్రచారం ప్రకారం, నవంబర్ 5న హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య సాయి తేజ్ నిశ్చితార్థం జరగనున్నట్లు సమాచారం. అయితే, ఆయన వివాహం చేసుకోబోయే అమ్మాయి వివరాలను చాలా గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. ఇక, డిసెంబర్ 10న వివాహం జరిపి, ఆ తర్వాత సినీ ప్రముఖుల కోసం ప్రత్యేకంగా రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సాయి తేజ్ 'సంబరాల ఏటి గట్టు' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ వార్తలపై మెగా కుటుంబం నుంచి గానీ, సాయి తేజ్ నుంచి గానీ అధికారిక ప్రకటన వస్తేనే పూర్తి స్పష్టత రానుంది. ఒకవైపు సాయి తేజ్ పెళ్లిపై ప్రచారం జరుగుతుండగా, మరోవైపు యంగ్ హీరో తేజ సజ్జా తన పెళ్లి విషయాన్ని ధ్రువీకరించారు. అమెరికాలో నివసిస్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను వివాహం చేసుకోబోతున్నట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. తమది పెద్దలు కుదిర్చిన వివాహమని, కాబోయే భార్యకు సినీ పరిశ్రమతో ఎలాంటి సంబంధం లేదని తేజ స్పష్టం చేశారు. నవంబర్‌లో నిశ్చితార్థం, డిసెంబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకకు కూడా కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఇలా ఒక హీరో పెళ్లి వార్త ప్రచారంలో ఉండగా, మరో హీరో అధికారికంగా ప్రకటించడంతో టాలీవుడ్‌లో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది.

సుస్మితా శెట్టి ఖాతాలో పడిన మరో క్రేజీ ఆఫర్!



'మ్యాడ్ స్క్వేర్' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ అండ్ బ్యూటిఫుల్ యాక్ట్రెస్ సుస్మితా శెట్టి, తన మొదటి ప్రయత్నంలోనే నటనతో ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. ఇటీవల విడుదలైన 'జగమే సంగీతం' సిరీస్‌లో మెరిసి మెప్పించిన ఈ భామ, ప్రస్తుతం వరుస ఆఫర్లతో ఫుల్ జోష్‌లో ఉంది. ప్రస్తుతం తెలుగులో యంగ్ హీరో మౌళి సరసన 'దొంగ నా కొడుకు' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీను కంబాల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని, నవంబర్ 13న థియేటర్స్‌లోకి రాబోతోంది.ఇదిలా ఉంటే, సుస్మితా శెట్టి కెరీర్‌లో మరొక కీలక మలుపు తిరిగింది. ఈ భామ తాజాగా తమిళ చిత్రసీమలోకి ఎంట్రీ ఇస్తోంది. ప్రముఖ యూట్యూబర్ వీజె సిద్ధు దర్శకత్వం వహిస్తూ హీరోగా నటిస్తున్న 'దయాంగారం' సినిమాలో సుస్మితా శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలో నట్టి,నితిన్ సత్య,వాట్సాప్ మణి,హర్షత్ ఖాన్,ఇళవరసు,కాళీ వెంకట్, ఆదిత్య కతిర్, మల్లేష్ కన్నన్, చుట్టి అరవింద్, నక్కలిటీస్ చెల్లా, దీప, పసంగ శివకుమార్, ఓక్ సుందర్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. సిద్ధుకుమార్ సంగీతం అందిస్తున్న ఈ తమిళ చిత్రాన్ని డిసెంబర్ 11న థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో పాటు కోలీవుడ్‌లోనూ ఎంట్రీ ఇస్తుండటంతో సుస్మితా శెట్టి కెరీర్ నెక్ట్స్ లెవెల్‌కి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది.

నేను పార్టీలకు తిరిగే రకం కాదు..

బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితమే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన కల్కి, సాహో వంటి చిత్రాలతో మెప్పించిన ఈ భామ.. ఎంత బిజీగా ఉన్నప్పటికీ నిత్యం సోషల్ మీడియాలో హాట్ అండ్ గ్లామరస్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంటుంది. తనదైన హాట్ షో చేస్తూ.. అందరినీ ఆశ్చర్యపరుస్తుంటుంది. దీంతో ఈ భామను చూడగానే ఈమె రియల్ లైఫ్‌లోనూ రాత్రింబవళ్లు పబ్‌లు, పార్టీలు, హ్యాంగౌట్స్‌తో కాలం గడిపేస్తుందని అంతా చర్చించుకుంటున్నారు. సినిమా అవకాశాలతో కంటే పార్టీలతో బిజీగా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో.. తాజాగా, దిశా పటానీ తన గురించి ప్రచారంలో ఉన్న ఈ రూమర్స్ అన్నింటికీ చెక్ పెట్టింది. సోషల్ మీడియాలో కనిపించే తన గ్లామరస్ ఇమేజ్‌కి, తన రియల్ లైఫ్ స్వభావానికి అస్సలు సంబంధమే లేదని క్లారిటీ ఇచ్చింది. తాను అసలు పార్టీలకు తిరిగే రకమే కాదని, పర్సనల్ లైఫ్‌లో చాలా రిజర్వ్‌డ్‌గా ఉంటానని తేల్చిచెప్పింది. ఎవరితోనూ త్వరగా కలవలేనని, బయట నెటిజన్లు అనుకుంటున్నట్టుగా నైట్ లైఫ్, పబ్ కల్చర్‌కు తాను చాలా దూరమని వెల్లడించింది. గ్లామర్ ఫోటోషూట్స్ చూసి తప్పుగా అనుకోవద్దని కోరింది. సినిమాల్లో కనిపించే గ్లామర్ పాత్రలు కేవలం నటనలో భాగం మాత్రమేనని, వాటిని వ్యక్తిగత జీవితంతో కంపేర్ చేయడం సరికాదని దిశా అభిప్రాయపడింది. షూటింగ్ లేని సమయంలో ఇంట్లోనే ప్రశాంతంగా ఉండటం, పుస్తకాలు చదువుకోవడం, జిమ్‌లో వర్కవుట్లు చేయడం, తన పెట్స్‌తో సమయం గడపడమే తనకు ఇష్టమైన పని అని చెప్పింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. RNI No : TGTEL/25/A1676, Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com